

# నవభూమి తెలంగాణ అనుబంధం

05 అక్టోబర్,2024 శనివారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


### మైనంపల్లి బెదిరింపు

# రాజకీయాలు చెల్లవు

- రాజకీయ మెప్పుకోసమే అసత్య ఆరోపణలు సరికాదు
- కాంగ్రెస్‌లో మైనంపల్లి హోదా ఏమిటి?
- కేటీఆర్,హరీష్ రావుల మీద మాట్లాడే అర్హత మైనంపల్లికి ఉందా!
- ఏ ప్రోటోకాల్‌తో ఎమ్మెల్యే కుటుంబానికి ఎస్కార్ట్ ఇస్తారు?
- మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్




**మెదక్. ప్రతినిధి నవభూమి :** కాంగ్రెస్ పార్టీలో మైనంపల్లి హనుమంతరావుకు బెదిరింపులకు ఎవ్వరు భయపడరని ఏం హోదా హరీష్ రావు, కేటీఆర్ ల పై విమర్శలు చేస్తున్నారని మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్,మాజీ ఏ యం సి చైర్మన్ బట్టి జగపతి లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టి కార్యాలయంలోమున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి , ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనంపల్లి హన్మంతరావు ఏ హోదాతో మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ ల పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో నీ హోదా ఏంటని చెప్పాలని డిమాండ్ చేశారు., ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెప్పుకోస%శీ% రాజకీయ పలుకుబడి కోసం మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ ల పై అసత్య ఆరోపణలు చేస్తూ మైనంపల్లి హనుమంతరావు బెదిరింపు రాజకీయాలు చేస్తున్నాడని, అంత సత్తా ఉంటే ముందు మెదక్ సమస్యలు పరిష్కరించి నియోజకవర్గ అభివృద్ధి చేయాలని బెదిరింపు చిల్లర రాజకీయాలు మానుకోవాలని అన్నారు.మంత్రి కొండా సురేఖ మాజీ మంత్రి కేటీఆర్ పై చేసిన ఆరోపణలు బేషరతుగా వెనక్కి తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. దుబ్బాక లో మైనం పల్లి హనుమంత్ రావు, మాజీ మంత్రులు కేటీఆర్ ,హరీష్ రావు పై పెట్రోల్ పోసి తగలబెడతాం అనే వ్యాఖ్యలను పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నా మన్నామని మండిపడ్డారు.చిల్లర రాజకీయాలు కోసం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మంత్రి కొండా సురేఖ అనవసరంగా రాజకీయ పలుకుబడి కోసం బురద చల్లే ప్రయత్నం మానుకోవాన్నారు.నిండు అసెంబ్లీ లో మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి మీద సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడితే ఎవరు స్పందించలేదని గుర్తు చేశారు.కేటీఆర్ ను అనవసరంగా ఈ విషయంలోకి లాగారని ఇది సరైన పద్ధతి కాదు అన్నారు.మాజీ మంత్రి హరీష్ రావు మల్లన సాగర్ ముంపు గ్రామాల ప్రజలను ఒప్పించి నిర్మాణం చేపట్టారని దానివలన రెండు పంటలుపండుతున్నాయన్నారు. హైదరాబాద్ లోసీఎం రేవంత్ రెడ్డి హైడ్రా బాధితులను క్షేత్రస్థాయిలో వెల్లి పరిశీలిలిస్తే వారి బాధలేంటో తెలుస్తాయన్నారు.మూసి ప్రక్షాళన వలన ఎవరికి లాభం జరుగుతుందో ఆలోచించాలనిసిద్దిపేట అభివృద్ధి తో పోటీ పడితే ప్రతిపక్షంగా సహకరిస్తామని తెలిపారు.మెదక్ ఎమ్మెల్యే మెదక్ నియోజకవర్గానికిపెద్ద ఎత్తున నిధులు తీసుకురావాలనిమెదక్ పట్టణంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని మండిపడ్డారు.మెదక్ నియోజకవర్గం లో రుణమాఫీ జరగని రైతుల సమస్యలు పట్టించుకోకుండా పోలీసులు అడ్డుపెట్టుకొని సమస్యల మీద ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు పెడుతున్నారని ఆరోపించారు.మెదక్ ఎమ్మెల్యే గా మైనంపల్లి రోహిత్ గెలిచి 9 నెలలు అవుతున్న ఒక్క పైసా నిధులు తెలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మైనం పల్లి హనుమంత్ రావు ది కాంగ్రెస్ పార్టీలో హోదా ఎందో చెప్పాలని డిమాండ్ చేశారు.గతంలో ఇదే కాంగ్రెస్ నాయకులు మెదక్ నియోజకవర్గంలో ఇద్దరు ఎమ్మెల్యే లు అని ప్రచారం చేశారు. మరి ఇప్పుడు మైనంపల్లి కుటుంబం నియోజకవర్గానికి వస్తే పోలీసులు ఏ హోదాలో ఎస్కార్ట్ ఇస్తున్నారని హనుమంతరావుకు సవాల్ విసిరారు. ప్రోటోకాల్ ఇస్తున్నారని ప్రశ్నించారు.నాడు ప్రశ్నించినవారే నేడు మెదక్ నియోజకవర్గం సర్వ నాశనికి నాంది అవుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి,జయరాజ్,.శ్రీనివాస్,హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం, నాయకులు ప్రభు రెడ్డి, సాయిలు,రాజు, మోహన్ రాథోడ్, కిరణ్, భువన్, చందు పాషా తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ

- ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ క్రాంతి.. టిజీ ఐసీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి






**సంగారెడ్డి బ్యూరో నవ భూమి :** సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబడిన సీఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ హైదరాబాద్ నుండి వికారాబాద్ మీదుగా సంగారెడ్డికి చేరుకున్నది.సంగారెడ్డి పట్టణ కేంద్రంలో పెద్దాపూర్ లో డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ కి ఘన స్వాగతం పలికారు. టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, టిఎన్ జీవోస్ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఘన స్వాగతం పలికారు.ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం త్వరలో జరగబోయే సీఎం కప్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించి పట్టణ గ్రామీణ ప్రాంతాల నుండి ఎక్కువ క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించడమే ముఖ్య లక్ష్మని నీ డివై ఎస్ఓ కాసిం బేగ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో పరమేష్,టిఎన్ జీవోస్ నాయకులు వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్, ఆర్ఆర్ డిస్ట్రిక్ట్ డివై ఎఫ్ఓ వెంకటేశ్వర్లు, సీఎం కప్ సీఎం కప్ కాన్వాయ్ ఇంచార్జ్ సిఐ మధు, యువజన సంఘాల అధ్యక్షుడు కూన వేణు తోపాటు క్రీడాకారులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

### ప్రతి మహిళకు ఇంటి పెద్ద అన్న రేవంత్ రెడ్డిగా

# మహిళలు గుర్తుంచుకుంటారు



**వికారాబాద్ అక్టోబర్ 4 నవ భూమి జిల్లా ప్రతినిధి :** ప్రతి నిరుపేద మహిళలకు ఇంటి పెద్ద దిక్కులాగా రేవంత్ రెడ్డి అన్న ఆదుకుంటున్నాడని త్వరలోనే కల్యాణ లక్ష్మి పథకం తో పాటు తులం బంగారం ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చిందని ఇచ్చిన మాట ప్రకారం త్వరలో తులం బంగారం ఇవ్వన్నట్లు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని నవాబుపేట మండలానికి సంబంధించిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారుచేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన నియోజకవర్గనికి సంబంధించిన 221 మంది లబ్ధిదారులు చెక్కులు మరియు చేవెళ్ల మండలానికి సంబందించిన 33 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా మీడియాతో శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ నియోజకవర్గానికి చెందిన 221మంది లబ్ధిదారులకు 95 లక్షల 30వేల 5 వందల రూపాయలు గల చెక్కులను మరియు చేవెళ్ల మండలానికి సంబందించిన 33 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు 33 లక్షల 5 వందల 28 రూపాయల గల చెక్కులను లబ్ధిదారులకు అంద జేయడం జరిగింది.

## మొక్కజొన్న రైతులకు అవగాహన సదస్సు

**మోమిన్ పెట్ నవ భూమి ప్రతినిధి :** మోమిన్ పేట్ సెప్టెంబర్4(నవ భూమి న్యూస్) రైతులకు హైటెక్ సీడ్ ఇండియా కంపెనీ వారు రంగారెడ్డి జిల్లా మేనేజర్ భరత్ రెడ్డి స్టేట్ హెడ్ విజయ రెడ్డి మార్కెటింగ్ కోఆర్డినేటర్ బిందు సంతోష్ రాజులుమొక్కజొన్న పంట పైన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండల పరిధిలోని మొరంగ పల్లి గ్రామ సమీపంలో రైతుల మొక్కజొన్న పొలాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొరంగ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి పొలంలో ప్రదర్శన నిర్వహించి ఘనంగా సన్మానించారు5101 ప్రత్యేకత అధిక దిగుబడి మార్కెట్లో మంచి ధర పొడువు రకం మొక్కజొన్నలో సోకే తెగుళ్ల అన్నిటికి తట్టుకునే శక్తి అత్యధిక న్యానత గింజలు కలిగి ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమానికి రైతులు భారీ సంఖ్యలో వచ్చి 5101 సోనా హైబ్రిడ్ ఫలితాలను ప్రత్యక్షంగా పరిశీలించి హైబ్రిడ్ పంట ప్రదర్శన విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో రైతులు కిష్టారెడ్డి మాణిక్ రెడ్డి నరసింహారెడ్డి పాండురంగ రెడ్డి మాణిక్యం నర్సింలు దేవరాజ్ బాబు ప్రవీణ్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయండి



**రామకృష్ణాపూర్ అక్టోబర్ 04 నవభూమి :** సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలని యాజమాన్యాన్ని మందమర్రి హెచ్ఎంఎస్ యూనియన్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు జె.శ్రీనివాస్ కోరారు.శుక్రవారం స్థానిక ఆర్ కె సిహెచ్ పి గనిలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి ప్రస్తుతం అత్యద్భుతంగా లాభాలను గడిస్తున్నాయంటే దానిలో కాంట్రాక్టు కార్మికుల కృషి కూడా ఎంతో ఘణనీయమైందని అన్నారు. బెల్ట్ క్లీనింగ్ కార్మికులు టెండర్ టైం అయిపోవడంతో తిరిగి ఇంటికే పరిమితం కావడమేంటని ప్రశ్నించారు.ముందుగానే టెండర్లను యాజమాన్యం ఆహ్వానించి వారికి ఖాళీ రాకుండా చూడాల్సిన భాద్యత యాజమాన్యం తీసుకోవాలన్నారు.ఉద్యోగభద్రత మినిమంవేజెస్ యాజమాన్యం ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు.దీపావళి బోనస్ 8.33% ఇవ్వాలని సర్క్యులర్ ఉన్నప్పటికీ కొంతమంది కాంట్రాక్టర్లు వారికి నెలనెలా కలుపుతున్నామని బోనస్ ఇవ్వకుండా మోసం చేస్తున్నారని తెలిపారు.బోనస్ రాని కార్మికులు హెచ్ఎంఎస్ యూనియన్ ను సంప్రదించాలని మీ బోనస్ మా బాధ్యతని కార్మికులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## కళాశాలను సందర్శించిన డిఐఓ మాధవి

**నర్సాపూర్ నవభూమి :** కౌల్చారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలను డిఐఓ మాధవి సందర్శించి కళాశాలలో జరుగుతున్న త్రైమాసిక పరీక్షా విధానాన్ని తనిఖీ చేశారు. తదనంతరం ఆమె మాట్లాడుతూ వివిధ కోర్సుల్లోని పాఠ్యాంశాలను త్వరగా పూర్తి చేసి విద్యార్థులను ప్రణాళికబద్ధంగా చదివించి వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాలను సాధించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు డి ఐ ఓ మాధవిని శాలువాతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలోప్రిన్సిపాల్ హేమచందర్ , ఉపాధ్యాయులు యాద గౌడ్, లక్ష్మీనారాయణ, గంగ తదితర ఉపాధ్యాయ బృందంతో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు



### రోడ్డు ప్రమాదాలను నివారించి

# విలువైన ప్రాణాలను కాపాడాలి

◆ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి





**సంగారెడ్డి బ్యూరో నవ భూమి :**జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం, విలువైన ప్రాణాలను కాపాడటానికి పగడబందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని పేర్కొన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా పని చేయాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ముఖ్యంగా లకడారం, కంది, నోవా పాన్, ముత్తంగి స్వీట్ హార్ట్ కార్నర్, రుద్రారం గీతం రోడ్, కవలం పేట్ మామిడిపల్లి ఎక్స్ రోడ్ వంటి ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయనన్నారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడపటం ప్రధాన సమస్యగా ఉంది. వారి కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించడం వలన రోడ్డు ప్రమాదాల్లో తీవ్రగాయాల నుంచి రక్షణ పొందడం సాధ్యమని, దీని పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మీడియా, పాఠశాలలు, కాలేజీల సహకారం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల సమన్వయం కేవలం కాగితాలపైనే కాకుండా, దృశ్యమాన చర్యల రూపంలో అమలుచేయాలని సూచించారు. ప్రత్యేకించి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ మరియు రహదారుల ఇంజనీరింగ్ అధికారులు ప్రమాదాలను నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వంటి కారణాలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కారణాలను తగ్గించేందుకు రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, ప్రమాదాల నిర్వహణకు సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రహదారి పక్కన ఉన్న అక్రమ నిర్మాణాలు ప్రమాదాలను మరింత పెంచుతున్నాయని , వాటిని తొలగించడం అత్యవసరమని కలెక్టర్ తెలిపారు . రహదారి ఇరువైపులా నిబంధనలకు అనుగుణంగా ప్రదేశాలు ఉండేలా చూడాలని, పెట్రోల్ బంకులు, హోటళ్ల వద్ద ప్రవేశం, నిష్క్రమణ మార్గాలు సక్రమంగా ఉండేలా చూడాలని, పారిశుద్ధ్య నిర్వహణ పంచాయితీ సెక్రటరీలు సక్రమంగా చూసుకోవాలని ఆమె ఆదేశించారు.రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా వర్క్‌షాప్‌లను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ వర్క్‌షాప్‌లు ప్రజలతో పాటు అన్ని వర్గాలకు, ముఖ్యంగా స్కూల్ విద్యార్థులకు, వాహనదారులకు, వ్యాపారులకు, కర్మాగార సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ఉపయోగపడతాయని తెలిపారు.రోడ్డు ప్రమాదాలు జరిగితే సమయానికి సహాయ చర్యలు తీసుకోవడం ముఖ్యమని, హైవే మీద ప్రమాదాలు జరిగితే అంబులెన్స్ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.108 సిబ్బందికి ఈ విషయంలో మరింత శిక్షణ ఇవ్వాలని, ప్రమాద సమయంలో వారు ఎలా స్పందించాలి,ప్రమాదగ్రస్తులను ఆసుపత్రికి తీసుకెళ్లడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని డి ఎం అండ్ హెచ్ ఓ అధికారులకు సూచించారు.ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా చర్యలు తీసుకోవడం అత్యవసరం. ముఖ్యంగా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నేషనల్ హైవే రహదారులను శుభ్రం చేయాలని, రహదారి పక్కన చెత్తను పడేయకుండా చూడాలని, అవి ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉండవని జిల్లా కలెక్టర్ చెప్పారు. పటిష్టమైన పారిశుద్ధ్య నిర్వహణ కోసం సంబంధిత అధికారులు కృషి చేయాలని, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యవసరమని పేర్కొన్నారు.జిల్లాలో రోడ్డు భద్రతా చర్యలను మెరుగుపరచడం లక్ష్యంగా, జిల్లా ఎస్పీ రూపేష్ పిపిటి ప్రదర్శన ద్వారా రోడ్డు ప్రమాదాలకు దారితీసే ప్రధాన కారణాలను వివరించారు. జిల్లాలో రోడ్డు భద్రతా చర్యలనుమెరుగుపరచడం లక్ష్యంగా, జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగింది.అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలని ఎస్పీ సూచించారు. రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమం తప్పకుండా నియంత్రించడంతో ప్రమాదాల నివారణకు దోహదం అవుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్, నేషనల్ హైవే అథారిటీ పీడి,ఆయా అధికారులు, ఎల్ ఎన్ టి అధికారులు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్య, పంచాయితీ శాఖల అధికారులు, , ఆర్టీసీ ఆర్ ఎం,డి ఎం, తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డులు

# అందించే విధంగా అధికారులు పనిచేయాలి

◆ జిల్లా ప్రత్యేక అధికారి దివ్య రాజన్



**వికారాబాద్, అక్టోబర్ 4: నవ భూమి జిల్లా ప్రతినిధి :** ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డులు అందించే దిశగా అధికారులు పనిచేయాలని సెర్ప్ సీఈఓ, జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్ తెలిపారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొంపల్లిలో డిజిటల్ కుటుంబ ఇంటింటి సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి సెర్ప్ సీఈఓ, జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ.ప్రభుత్వం ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు అందజేయనున్న నేపథ్యంలో మున్సిపల్ వార్డుల్లోకి, గ్రామాల్లోకి వచ్చే అధికారులకు తమ కుటుంబాల సమాచారాన్ని అందజేయాలన్నారు. సర్వే బృందాలు తమ గ్రామాలకు వచ్చినప్పుడు అందుబాటులో ఉండి తమ సమాచారాన్ని అందజేయాలని ఆమె ప్రజలకు సూచించారు.ప్రస్తుతం ఉమ్మడిగా ఉన్న కుటుంబాలు విడిగా ఉండాలనుకుంటే కుటుంబ యజమానిగా ఉండవలసిన వారితో వేరుగా డిజిటల్ కార్డు పొందేందుకు సమాచారాన్ని సర్వే బృందాలకు తెలియజేసి నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. సర్వే బృందాలు గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు కొందరు కుటుంబ సభ్యులు అందుబాటులో లేనట్లయితే డిజిటల్ కార్డు నిమిత్తం ఫోటోను తీసుకునేందుకు సమయం ఇచ్చి వివరాలు సేకరించాలని అధికారులకు సూచించారు క్షేత్రస్థాయి పరిశీలనలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఇడియం మహమూద్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



నవభూమి

www.epaper.navabhoomi.in

## నూతన గృహప్రవేశం విందులో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





**నర్సాపూర్ నవభూమి:** నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొల్చారం గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ ఎండుగుల కృష్ణ (అంజనిపుత్ర) నూతన గృహం నిర్మించుకొని శుక్రవారం నాడు గృహప్రవేశం నిర్వహించగా అట్టి గృహప్రవేశానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి కి ఆహ్వానం పలుక గా కార్యకర్త ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశానికి విచ్చేసి విందు భోజనాన్ని స్వీకరించారు. పార్టీ కార్యకర్త కృష్ణ కుటుంబ సభ్యుల ఆత్మీయ పలకరింపులతో మాట్లాడి అందరి బాగోగులు అడిగి తెలుసుకున్నారు ఆమె వెంట బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, నాయకులు కే రాజా గౌడ్, ముత్యం ప్రవీణ్ కుమార్, పాంద్ర వెంకటేశం, పాంద్ర శ్రీనివాస్, అరికెల నాగయ్య, లంబాడి శ్రీనివాస్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభించిన దేవరాపల్లి భజన భక్తుల మండలి సభ్యులు


**వికారాబాద్ అక్టోబర్ 4 నవ భూమి జిల్లా ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలోని దేవరంపల్లి గ్రామంలో భజన భక్త మండలి సభ్యుల ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు పురోహితుల సమాజంలో దుర్గామాత ప్రతిష్టించి రోజుకో అవతారం తో అలంకరిస్తూ నవరాత్రులు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు రాజకీయాలకతీతంగా గ్రామస్తులందరూ అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్ కేంద్రారెడ్డి బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కరుణాకర్ రెడ్డి ముత్యం రెడ్డి నవీన్ రెడ్డి భజన భక్త మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు





### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

## ప్రారంభమైన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు











**కాటారం,అక్టోబర్ 4 నవభూమి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం కాటారం వారి ఆద్వర్యంలో గురువారం రోజున శ్రీ దుర్గాదేవి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు.దుర్గాదేవి అమ్మవారిని విగ్రహధాత కలికోట కల్పన - శ్రీనివాస్ ల ఇంటివద్ద నుండి సొన్నాయి మేలాలతో,మహిళల మంగళ హారతు లతో,బాణసంచా పేల్చుతు ఊరేగింపుగ అమ్మవారి ని మండపం వద్దకు తీసుకచ్చారు.రెడ్డి కాలని లోని బీరేల్లి అంజయ్య ఇంటి వద్ద ప్రతిష్ఠ చేసారు. దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు 10 రోజులు ఘనంగా జరుగుతాయని కాటారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేసాడు.దుర్గాదేవి మాల ధరించిన స్వాములు,గ్రామస్తులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి కలుష పూజ,నవగ్రహ పూజలు,అభిషేకాలు,కుంకుమ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.రెండవ రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. రెండవ రోజు శుక్రవారం రోజున అమ్మవారికి పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.పూజల అనంతరం వచ్చిన భక్తులకు పూజారి అమ్మవారి తీర్థ, ప్రసాదాలు అందజేశారు.తేది.03/10/2024 గురువారం నుండి తేది:12/10/2024 వరకు శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేసాడు.అమ్మవారు రోజుకు ఒక అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తుందని తెలిపాడు.మొదటి రోజు శ్రీ స్వర్ణకవచఅలంకృత దుర్గాదేవిగా,రెండవ రోజు బాల త్రిపుర సుందరి దేవిగా,మూడవ రోజు గాయిత్రి దేవిగా,నాల్గవ రోజు అన్నపూర్ణ దేవిగా,ఐదవ రోజు లలితా త్రిపుర సుందరీ దేవిగా,ఆరవ రోజు మహాలక్ష్మి అమ్మవారి గా,ఏడవ రోజు సరస్వతి దేవిగా,ఎనిమిదవ రోజు దుర్గాదేవిగా,తొమ్మిదవ రోజు మహిషాసుర మర్దిని,పదవ రోజు శ్రీ రాజ రాజేశ్వరీ దేవిగా భక్తులకు దర్శనం ఇస్తుందని తెలిపాడు.శనివారం ఉదయం పూజ అనంతరం అమ్మవారి సన్నిధిలో 24 గంటల భజన (ఏకాహాం) ఉంటుందని కమిటీ వారు తెలియజేసారు.లక్ష్మీ పూజలు, సరస్వతి పూజలు,చండీ హోమం,భజనలు అంగరంగ వైభవంగా నిర్వహించబడుననీ తెలిపారు.భక్తులు కులాలకు, మతాలకు,పార్టీలకు అతీతంగా అందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

### ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుపై

## అసత్య ఆరోపణలను చేస్తే సహించేది లేదు

- కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల హెచ్చరిక
- మంత్రి శ్రీధర్ బాబుపై చల్ల నారాయణ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు.



**కాటారం,అక్టోబర్ 4 నవభూమి ప్రతినిది,:** గురువారం రోజున బీజేపీ పార్టీ నాయకుడు చల్ల నారాయణ రెడ్డి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పై చేసిన అసత్య ప్రచారాన్ని ఖండించిన కాటారం మండల కాంగ్రెస్ నాయకులు.మంథని నియోజకవర్గం లో స్వర్గీయ శ్రీపాదరావు, మంత్రి శ్రీధర్ బాబు లు విద్య పరంగా ఎంతో కృషి చేశారని,మంథని లో జెఎన్టియు కళాశాల,డిగ్రీ, ఇంటర్ కళాశాలలు,కాటారంలో పాలిటెక్నిక్ కాలేజీ,ఐటిఐ కాలేజీ,మహా ముత్తారంలో జూనియర్ కాలేజీ, దొబ్బలపాడులో మోడల్ స్కూల్, గంగారం లో మోడల్ స్కూల్ ఇవి అన్నీ చల్ల నారాయణ రెడ్డి కీ కనబడటం లేదా అని కాంగ్రెస్ నాయకులు నారాయణ రెడ్డి నీ హెచ్చరించారు.గత పది సంవత్సరాలు తెరాస ప్రభుత్వంలో రాష్ట్ర నాయకునిగా ఉండి ఇప్పుడు బీజేపీ పార్టీ లో చేరి రాష్ట్ర నాయకులు అని చెప్పుకుంటూ తిరుగుతున్నావు అని అన్నారు. కాటారం మండలానికి నువ్వు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.గత నెలలో గంగారం లో జరిగిన సంఘటన ఆటోలో దొరికిన గుడుంబాకి సంబందించిన విషయంలో నువ్వు చేసిన ధర్నా వల్ల సుమారు నాలుగు గంటలు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని,ఈ విషయంపై కాటారం పోలీస్ లు చట్ట పరంగా వెళ్తే ఈ విషయం పై మంత్రి శ్రీధర్ బాబు పై నెట్టడం సరికాదు అని కాంగ్రెస్ నాయకులు అన్నారు.మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీనుబాబు కీ భద్రత కలిపిస్తున్నారని నారాయణ రెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తున్నాం అన్నారు.మంథని నియోజకవర్గం లోని మారుమూల ప్రాంతం ఐన పంకెన ,పలిమేల, మహాముత్తారం ప్రాంతాల్లో చనిపోయిన వారి కుటుంబం సభ్యులను ఓదార్చడానికి వెళ్తే ఆ ఏరియా మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కాబట్టి భద్రత దృష్ట్యా పోలీసు లు భద్రత ఇచ్చారు.ఈ విషయం పై నారాయణ రెడ్డి అసత్య ఆరోపణలు చేశాడని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,దామెరకుంట మాజీ సర్పంచ్ బాసాని రఘువీర్,ఎంపీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు మహేష్ రవీందర్ రావు, భూపెల్లి రాజు,యూత్ నాయకులు చీటూరి మహేష్, ఏనుగంటి తిరుపతి,గట్టయ్య యాదవ్,ఆత్మకూరి కుమార్, రాజ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నోముల రాజయ్య పల్లిలో శుక్రవారం సభ



**చొప్పదండి, అక్టోబర్ 4 (నవ భూమి):** చొప్పదండి మండలం ఆర్నకొండ పరిధిలోని నోముల రాజయ్య పల్లి అంగన్వాడి కేంద్రంలో "శుక్రవారం సభ "నిర్వహించారు. మహిళలు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, పౌష్టికా హారం తీసుకోవాలని, తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి పెట్టాలని సూచించారు. ఎంపీడీవో, గ్రామ ప్రత్యేక అధికారి వేణుగోపాలరావు, వైద్యాధికారి శైలేందర్, అంగన్వాడి టీచర్ సరోజ పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతులు చేయాలని ఎమ్మెల్యే ఆదేశం



**చొప్పదండి,అక్టోబర్4(నవ భూమి) :** రుక్మాపూర్ నుంచి ఆర్నకొండ వరకు రోడ్డుపై గుంతలను పూడ్చి మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం కలెక్టర్ పమేలా సత్పతికి సూచించారు. దీనికి వెంటనే కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు.పెద్ద పెద్ద గుంతలు పడి వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఎమ్మెల్యే రోడ్డును పరిశీలించారు. అనంతరం ఇటీవల గుమ్లాపూర్ దగ్గర ప్రారంభించిన మోతె కాలువల పనులను పర్యవేక్షించి గడువులోగా పూర్తి చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పురం రాజేశం, పెరుమాండ్ల గంగయ్య, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్లాపూర్‌లో 'శుక్రవారం సభ'

**చొప్పదండి,అక్టోబర్4(నవ భూమి) :** గుమ్లాపూర్ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో "శుక్రవారం సభ" నిర్వహించారు. శుక్రవారం సభ సభ్యులను మహిళలు ఉపయోగించుకోవాలని, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని,ఏ సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. అనంతరం బతుకమ్మ ఆడారు. గ్రామపంచాయతీ కార్యదర్శి అభినవ్ తదితరులు పాల్గొన్నారు.



### జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై

# ప్రభుత్వ విధానం ప్రకటించాలి

- మీడియా అకాడమి ఏకపక్ష వ్యవహారంపై అభ్యంతరం
- ఇళ్ళస్థలాలకు దరఖాస్తుల పేరుతో జర్నలిస్టులను మభ్య పెట్టొద్దు
- ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్





**సంగారెడ్డి బ్యూరో నవ భూమి :** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామంటూ రాష్ట్రవ్యాప్తంగా ఒక జర్నలిస్టు యూనియన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. జర్నలిస్టులను మభ్యపెట్టి పక్కదారి పట్టించేందుకు ఆ యూనియన్ చేస్తున్న చర్యలను ఫెడరేషన్ నాయకులు వ్యతిరేకించారు. యూనియన్ చేస్తున్న అనధికారిక కార్యకలాపాలకు మీడియా అకాడమి ఛైర్మన్ మద్దతు ఇవ్వడాన్ని వారు తప్పుపట్టారు. శుక్రవారం సూరారం లోని అంబేద్కర్ భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, కార్యదర్శులు ఎస్ కె సలీమా, తన్నీరు శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల స్థలాల దరఖాస్తుల పేరుతో జర్నలిస్టులను అయోమానికి గురి చేస్తున్నారని, యూనియన్ పేరుతో దరఖాస్తులు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన, చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే సమాచార శాఖ ద్వార ప్రక్రియ చేపట్టాలని, లేదంటే అధికారులు,జర్నలిస్టు యూనియన్ల ప్రతినిధులు,సీనియర్ పాత్రికేయులతో కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. మీడియా అకాడమి చేయాల్సిన బాధ్యతలను పక్కన పెట్టి అన్ని పనులు తానే చేస్తామనడం, అందుకు ముఖ్యమంత్రి, మంత్రులు జర్నలిస్టులకు సంబంధించిన అన్ని విషయాలు ఛైర్మన్ కు అప్పగించడం సరైంది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో గానీ,మీడియా అకాడమీ నిర్వహణలో గానీ గత ప్రభుత్వంలో జరిగిన తప్పులే ఈ ప్రభుత్వంలో జరగకూడదని, అలా జరిగితే జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు,హైదరాబాద్ లో ఇప్పటికే ఉన్న జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీలను పరిగణలోకి తీసుకోవాలని,సొసైటీలలో లేని అర్హులైన జర్నలిస్టుల జాబితాను ప్రభుత్వం రూపొందించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల విషయంలో ఒక యూనియన్ చేస్తున్న హడావిడి,తప్పుడు ప్రచారాలతో జర్నలిస్టులు ఆందోళ చెందవద్దని ఆయన కోరారు. గత తొమ్మిదిన్నరేండ్లు టీఆర్ఎస్,బీఆర్ ఎస్ చేసిన మోసాన్ని చవి చూసిన జర్నలిస్టులు ఇక ఎవరు మోసం చేసినా భరించే పరిస్థితిలో లేరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్, కార్యదర్శి పి.శంకర్, సీనియర్ జర్నలిస్టులు జగదీశ్వర్, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో

# పారంభమైన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

**కాటారం,అక్టోబర్ 3 నవభూమి ప్రతినిది ,:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో గురువారం రోజున శ్రీ దుర్గాదేవి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు.దుర్గాదేవి మాల ధరించిన స్వాములు,గ్రామస్తులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మ వారికి కలుష పూజ,నవగ్రహ పూజలు,అభిషేకాలు,కుంకుమ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.నవరాత్రుల్లో రెండవ రోజయిన శుక్రవారం రోజున బాల త్రిపుర సుందరీ అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చింది.శుక్రవారం రోజున మహిళలు అమ్మవారికి నవగ్రహ పూజలు, అభిషేకాలు,కుంకుమ పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఆలయ పూజారి అమ్మవారు తీర్థ, ప్రసాదాలు అందజేశారు.తేది.03/10/2024 గురువారం నుండి తేది:12/10/2024 వరకు శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయని ఆలయ పూజారి రాంభట్ల కృష్ణమోహన్ శర్మ ఒక ప్రకటనలో తెలియజేసాడు.అమ్మవారు రోజుకు ఒక అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తుందని తెలిపాడు.మొదటి రోజు శ్రీ స్వర్ణకవచాలంకృత దుర్గాదేవిగా,రెండవ రోజు బాల త్రిపుర సుందరి దేవిగా,మూడవ రోజు గాయిత్రి దేవిగా,నాల్గవ రోజు అన్నపూర్ణ దేవిగా, ఐదవ రోజు లలితా త్రిపుర సుందరీ దేవిగా,ఆరవ రోజు మహాలక్ష్మి అమ్మవారి గా,ఏడవ రోజు సరస్వతి దేవిగా,ఎనిమిదవ రోజు దుర్గాదేవిగా,తొమ్మిదవ రోజు మహిషాసుర మర్దిని, పదవ రోజు శ్రీ రాజ రాజేశ్వరీ దేవిగా భక్తులకు దర్శనం ఇస్తుందని తెలిపాడు.ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.లక్ష్మీ పూజలు, సరస్వతి పూజలు,చండీ హెూమం,భజనలు అంగరంగ వైభవంగా నిర్వహించబడునని ఆలయ అర్చకులు కృష్ణమోహన్ శర్మ తెలిపాడు. నవరాత్రుల్లో మూడవ రోజైన శనివారం మహా చండీ హెూమం నిర్వహించబడునని ఆలయ అర్చకులు తెలిపారు.భక్తులు కుల, మతాలకు అతీతంగా అందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలియజేసారు.







# చొప్పదండి 7వ వార్డులో డిజిటల్ కార్డు సర్వే



**చొప్పదండి,అక్టోబర్4(నవ భూమి) :** చొప్పదండి 7వ వార్డులో శుక్రవారం ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను ప్రత్యేక అధికారి ఆర్ వి కర్ణన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పర్యవేక్షించారు. పైలట్ ఎక్సర్సైజ్ లో భాగంగా నిర్వహించిన ఈ సర్వేలో 176 ఇండ్ల సర్వే పూర్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నీరజ, కమిషనర్ కే నాగరాజు, మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా యువశక్తి ఫౌండేషన ఆధ్వర్యంలో రక్తదానం; మానవత్వం చాటుకుంటున్న యువశక్తి ఫౌండేషన్ చైర్మన్ సాయి తేజ





**వీపనగండ్ల అక్టోబర్ 5 నవభూమి :** కొల్లాపూర్ నియోజకవర్గం పెంట్లవెల్లి మండలం కేంద్రానికి చెందిన డి. జ్యోతి అనే మహిళ ఆపరేషన్ కోసం కొల్లాపూర్ గవర్నమెంట్ హాస్పిటల్ లో అడ్మిట్ అవడం జరిగింది. ఆమెకు వెంటనే ఎం పాజిటివ్ బ్లడ్ కావాలని నిర్ధారించగా కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ను ఆశ్రయించడంతో యువశక్తిబి ఫౌండేషన్ వనపర్తి జిల్లా చైర్మన్ సాయి తేజ వెంటనే స్పందించి రెండు యూనిట్ల బ్లడ్ ని ఇప్పించడం జరిగింది. కుటుంబ సభ్యులు సాయి తేజ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.యువశక్తి ఫౌండేషన్ జిల్లా చైర్మన్ సాయి తేజ మాట్లాడుతూ,, రక్త దానం చేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన లోకేష్ ని అభినందిస్తూ,ఆరోగ్యవంతమైన యువతి యువకులందరూ కూడా రక్తదానం చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లోకేష్, మహేష్, సందీప్ పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు తాళలేక జర్నలిస్టు ఆత్మహత్య

**వాంకిడి-నవభూమి** వాంకిడి మండలంలోని ఖిరిడీ గ్రామానికి చెందిన వడ్లూరి సురేష్ గురువారం రాత్రి 9గంటలకు మద్యం మత్తులో గడ్డి మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. ఓ దినపత్రికలో జర్నలిస్టుగా పని చేస్తున్న సురేష్ గత కొన్నేళ్లుగా ఆర్థిక ఇబ్బందులతో భాదపడుతున్నాడు. ఇదే క్రమంలో తన పిల్లలకు కనీసపు అవసరాలు కూడా తీర్చాలేక పోతున్నానని ఆవేధనతో మద్యం మత్తులో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన బైక్ పై ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల రెఫెర్ చేశారు. మంచిర్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం వేకువజామున మృతి చెందినట్లు మృతుడి భార్య వనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రశాంత్ పేర్కొన్నారు.

# మండలంలో పలు గ్రామాలలో డ్రై డే కార్యక్రమాలు

- ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన
- గట్లకుంట గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం





**కాటారం,అక్టోబర్ 4 నవభూమి ప్రతినిది,:** కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పలు గ్రామాల్లో కాటారం వైద్యాధికారిణి డాక్టర్.ఎం మౌనిక ఆదేశాల మేరకు అన్ని సబ్ సెంటర్ల లలో, గ్రామాలలో శుక్రవారం రోజున డ్రై డే కార్యక్రమాలు నిర్వహించారు.గట్లకుంట గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ ఆరోగ్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు.డ్రైడే కార్యక్రమాలలో,ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల,పరిసరాల పరిశుభ్రతల పట్ల అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఎలాంటి వ్యాధులు రావని ప్రజలకు తెలియ జేశారు.మురికి గుంటలలో నీరు నిల్వ ఉన్నట్లయితే దోమలు పుట్టి పెరుగుతాయని తెలియజేశారు.ఇంటి చుట్టూ మురికి గుంటలలో నీరు నిల్వ ఉన్నట్లయితే వెంటనే పూడ్చివేయాలని, కొబ్బరి బోండాలు,ప్లాస్టిక్ కవర్లు,పాత టైర్లు ఉంటే తీసివేయాలని సూచించారు. కూలర్లలో నీరు మారుస్తూ ఉండాలని,పూల కుండీలలో ఉన్న నీటిని కూడా తొలగించి ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలని,దోమలు కుట్టకుండా పుట్టకుండా చూసుకోవాలని,త్రాగు నీటిని కాచి వడబోసి చల్లార్చిన పిదపనే త్రాగాలని,దోమ తెరలు వాడాలని, కిటికీలకు జాలీ లు వేసుకోవాలని, తలుపులకు కూడా జాలి డోర్స్ పెట్టుకోవాలని అవగాహన కల్పించారు.జెట్ బిళ్ళలు వాడాలి అని తెలియజేశారు.ఈ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక, ఏంఎల్ఏచ్ పి డాక్టర్.ప్రియాంక,హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య,ఏఎన్ఎం నాగరాణి,సునిత ఆశా వర్కర్ లు పార్వతి,సరిత గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోలీసుల ప్రతిభను వెలికి తీయడానికే

# పోలీసు డ్యూటి మీట్..

- రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్‌లో సత్తా చాటాలి
- పోలీసు డ్యూటి మీట్ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్-2 ఐజి వి.సత్యనారాయణ ఐపియస్










**సంగారెడ్డి బ్యూరో నవభూమి :** జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ సందర్భంగా శుక్రవారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన గౌరవ మల్టీ జోన్-2 ఐ.జి వి.సత్యనారాయణ ఐ.పి.యస్. . ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ.. గత నెల 25,26 తేదీలలో జిల్లా స్థాయి డ్యూటీ మీట్ నిర్వహించి, అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జోనల్ స్థాయి డ్యూటీ మీట్ కు సెలెక్ట్ చేయడానికి, గత రెండు రోజులుగా సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాకు చెందిన అధికారులు, సిబ్బందికి జోనల్ లెవెల్ డ్యూటీ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ వివరించారు.అనంతరం గౌరవ ఐజి మాట్లాడుతూ.. పోలీసుల ప్రతిభను వెలికి తీయడానికే పోలీసు డ్యూటి మీట్.. నిర్వహించడం జరుగుతుందని ఈ డ్యూటీ మీట్ నందు సైంటిఫిక్ ఎవిడెన్స్, నేరం జరిగిన తర్వాత నేరస్థలాన్ని ఏ విధంగా ప్రొటెక్ట్ చేయాలి, నేరస్థలం నందు క్లూస్ ఏ విధంగా సేకరించాలి, కంప్యూటర్ పరిజ్ఞానం, మరియు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ పని తీరుపై పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ నెల 14 నుంచి 18 తేదీలలో జరిగే స్టేట్ లెవెల్ డ్యూటీ మీట్ నందు సత్తా చాటి, అనంతరం రాంచీలో జరిగే నేషనల్ స్థాయి డ్యూటి మీట్ కు అర్హత సాధించాలి అన్నారు.పోలీసులకు పేరు తీసుకువచ్చేది ఇన్వెసిగేషన్ అని ఈ డ్యూటి మీట్ ద్వారా ఇన్వెసిగేషన్ లో మెళకువలు నేర్చుకోవచ్చు అన్నారు. సరైన పద్ధతిలో ఇన్వెసిగేషన్ చేసి కేసును డిటెక్ట్ చేసినట్లయితే పనితీరును గుర్తించడం జరుగుతుందని అన్నారు.అనంతరం డిస్టిక్ లెవెల్ మరియు జోనల్ లెవెల్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు అందించడం జరిగింది. సంగారెడ్డి జిల్లా పోలీస్ డ్యూటీ నందు హనుమంతు ఇన్స్పెక్టర్, జహీరాబాద్ రూరల్ మొదటి స్థానంలో నిలవగా, విద్యాచరణ్ రెడ్డి ఎస్ఐ నారాయణ్ ఖేడ్ ద్వితీయ స్థానం, హరిశంకర్ రెడ్డి తృతీయ స్థానంలో నిలిచారు. అదేవిధంగా జోనల్ లెవెల్ మీట్ నందు విద్యాచరణ్ రెడ్డి ఎస్ఐ నారాయణ్ ఖేడ్ మొదటి స్థానంలో నిలవగా, రఘురాం ఇన్స్పెక్టర్ వికారాబాద్ ద్వితీయ స్థానం, హరిశంకర్ రెడ్డి తృతీయ స్థానంలో నిలిచారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా డ్యూటి మీట్ నోడల్ అధికారి అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, ఎ.ఆర్.డియస్పి నరేందర్, వికారాబాద్ డ్యూటి మీట్ నోడల్ అధికారి ఎ.ఆర్.డియస్పి వీరేష్, యస్.బి ఇన్స్పెక్టర్స్ విజయ్ కృష్ణ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్స్ రమేష్ డ్యూటి మీట్ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివి

### కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్

### మాల్ గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 4 (నవభూమి ప్రతినిధి) :** గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణలో పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివని కాంగ్రెస్ పార్టీ యాచారం మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని ఆయన మాల్ గ్రామ పంచాయతలో వివిధ హొదాలలో విధులు నిర్వహిస్తున్న 33 మంది సిబ్బందికి శుక్రవారం నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు తమ ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా ప్రజా ఆరోగ్యం కోసం అహర్నిశలు పనిచేస్తారని, వారి శ్రమను ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. కార్మికులకు అందవలసిన సౌకర్యాలు గత ప్రభుత్వం అమలు చేయక సంవత్సరాల తరబడి కార్మికులు వేచి చూశారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వారి సేవలను గుర్తించి సమస్యలను పరిష్కరించడంతోపాటు కనీస వేతన పెంపు అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పంచాయతీ సిబ్బంది సమస్యలను స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. మాల్ గ్రామ ప్రజలందరికీ తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. తమ సేవలను గుర్తించి దుస్తులు పంపిణీ చేసిన బట్టు శ్రీనివాస్ కు పంచాయతీ సిబ్బంధి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడుకుంట్ల రమేష్, గాలయ్య, మురళి, గొల్లపల్లి భాస్కర్, గొల్లపల్లి పాండు, చెలిమల బాలకృష్ణ, ఎల్గపల్లి రాజు, జకర్త రవి గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలను నిట్ట నిలువునా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 4 (నవభూమి ప్రతినిధి) :** అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను నిట్ట నిలువున వంచించిందని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతలతో సమావేశమైన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండు లక్షల రుణమాఫీపై దేవుళ్లపై ఓట్లు వేసి కూడా మాట తప్పారని చెప్పారు. సంపూర్ణ రుణమాఫీ జరగకుంటే కాంగ్రెస్ ను రైతన్నలే సమాధి చేయడం ఖాయమని ధ్వజమెత్తారు. రైతులకు కేసీఆర్ ప్రభుత్వం ఠంచనుగా ఏడాదికి రెండుసార్లు రైతుబంధు పంట సాయం అందించేదని గుర్తు చేశారు. ఎకరాకు రైతులకు, కౌలు రైతులకు రూ. 15 వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తామని చెప్పి నేడు నెరవేర్చకపోవడం సిగ్గుచేటని అన్నారు. రుణమాఫీ కోసం సగం మంది రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారని, వంకలు పెట్టి ఎగవేయాలని చూస్తే రైతులతో కలిసి ప్రభుత్వంపై తిరగబడతామని హెచ్చరించారు. గత ప్రభుత్వం మాదిరిగానే రైతుబంధు, రుణమాఫీ, రైతు బీమా, పంటల కొనుగోలు సక్రమంగా చేయాలని, అన్ని పంటలకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, నాయకులు చీరాల రమేష్, ఆకుల యాదగిరి, పిఏసిఎస్ చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి, కర్నే అరవింద్ పాల్గొన్నారు.






### పంచాయతీ నిధుల గోల్‌మాల్

# 'పీఎఫ్ఎంఎస్' నిధులు స్వాహా

- స్పెషల్ ఆఫీసర్ల పాలనలో కొందరు గ్రామ కార్యదర్శుల చేతి వాటం




**సంగారెడ్డి బ్యూరో నవ భూమి :** ఓ వైపు పంచాయతీల్లో నిధులు లేక ఇక్కట్లు పడుతుంటే.. కొన్ని చోట్ల పంచయతీ సిబ్బంది నిధులు గోల్‌మాల్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది.సంగారెడ్డి నియోజకవర్గం పరిధిలోని పంచాయతీల్లో మాత్రం సిబ్బంది యథేచ్ఛగా చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం మవుతున్నాయి. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకునేందుకు అందినకాడికి దండుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. చడీచప్పుడు లేకుండా అధికారులే ప్రజల సొమ్మును కాజేస్తున్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. తద్వారా పంచాయతీల సర్వతోముఖాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులు పక్కదారి పడుతున్నాయి.గ్రామాల అభివృద్ధి కోసం, ఆక్రమణల కట్టడి కోసం పని చేయాల్సిన అధికారులు అందినకాడికి దండుకుంటున్నారు. మండల పరిధిలోని కొన్ని గ్రామ పంచాయితీల మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు 'పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టం' (పీఎఫ్ఎంఎస్) నిధుల గురుంచి అవగాహన లేకపోవడంతో సెక్రెటరీ, ఆపరేటర్ల చేతివాటంతో భారీ మొత్తంలో స్వాహా చేసినట్లు భోగట్ట. పన్నుల రూపంలో ప్రజలు చెల్లించిన నగదును పంచాయతీకి జమ చేయకపోవడం, చేయని పనులను చేసినట్లు చిత్రీకరించి బిల్లులు పొందడం, కాంట్రాక్టు సిబ్బంది జీతాల పేరుతో నగదు కాజేస్తున్నట్లు తెలుస్తోంది.అధికారుల చేతికే 'డిజిటల్ కీ'..గతంలో జీపీ నిధులు డ్రా చేయాలంటే సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఓటీపీ వచ్చేది. ఇప్పుడు కాస్త ఓటీపీలకు అధికారుల మొబైల్ నెంబర్ ఇవ్వడం చర్చనీయంశంగా మారింది. అధికారుల చేతివాటానికి 'డిజిటల్ కీ' ఆజ్యం పోసినట్లైంది. శానిటేషన్, వాటర్ వర్క్స్ పేరు మీద అడ్డగోలుగా నిధులు డ్రా చేసి రూ.లక్షలు దండుకున్నట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్క ఓటీపీతో పీఎఫ్ఎంఎస్ నిధులను రూ.లక్షల్లో డ్రా చేయొచ్చు. ఈ లాజిక్‌తో సెక్రెటరీ, ఆపరేటర్లు ఇద్దరు మొబైళ్లకు ఓటీపీ వచ్చే విధంగా ఏర్పాటు చేసుకుని ఈ నిధులకు నకిలీ బిల్లులు పెట్టి అప్పనంగా మింగేస్తున్నారు.సెక్రెటరీ, ఆపరేటర్ల సంబంధీకుల పేరు మీద కూడా నకిలీ బిల్లులు సమర్పించి నిధులను కాజేస్తున్నారనే ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి. అడ్డమైన ఖర్చుల పేరుతో నకిలీ బిల్లులు రూపొందించి నగదును పలు రూపాల్లో పంచాయతీ సొమ్మును దిగమింగుతున్నారు. గ్రామాభివృద్ధి నిధుల కోసం ఏర్పాటు చేసిన బుక్స్, ఎంబీ రికార్డులు, మస్టర్లు, ఓచర్లు, చలన్లలో సైతం అవకతవకలు జరుగుతున్నాయని ఆయా గ్రామ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. హొటల్ నడిపే వ్యక్తులపై శానిటేషన్ పేరు మీద రూ.లక్ష డ్రా చేసినట్లుగా సమాచారం. వాస్తవానికి శానిటేషన్ పనులను పంచాయతీ సిబ్బంది చేయించి, బయట వ్యక్తులతో చేయించినట్లు బిల్లులు సమర్పించి రూ.లక్షలను కొంతమంది అధికారులు మింగేశారు. గత సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు తెలికుండా స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నిధులు స్వాహా అవుతున్నాయి. జనరల్ ఫండ్ ద్వారా ఇంటి పన్ను, లైసెన్సు, వ్యాపార లైసెన్సు విషయంలో జాప్యం జరుగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తుర్రు. ఓ ట్రేడ్ లైసెన్స్‌తో పలుమార్లు నకిలీ లైసెన్సులు తయారు చేసి నెంబర్ మార్చి దాని రుసుమును దండుకుంటున్నారు. కొంతమంది అధికారులు 14, 15వ ఫైనాన్స్, ఎంజీఎన్ఆర్జీఎస్ ద్వారా వచ్చే నిధులను దారి మళ్లిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ సౌకర్యం కాగా, వాటర్ లీకేజీ, పైపులు డ్యామేజ్ మెయింటనెన్స్ అంటూ అవసరం లేకున్నా కొంతమంది గ్రామాధికారులు వాటిపై ఖర్చులు చూపించి నకిలీ బిల్లులు తెచ్చి డబ్బులు వెనుకేసుకుంటున్నారు. ఇప్పటికైనా సంగారెడ్డి నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల్లో జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ జరిపి గోల్‌మాల్‌కు గురైన డబ్బులను రికవరీ చేయాలని కోరుతున్నారు. అప్పనంగా వెనకేసుకున్నా.. అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### మండల కేంద్రంలో గల బ్రాందీ షాప్‌లు

# బెల్ట్ షాప్‌లపై చర్యలు తీసుకోవాలి

- సిండికేట్ అయి ప్రజలను దోచుకుంటున్న తెలంగాణ, శ్రీనివాసా వైన్స్ షాపులు
- చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలను ఉద్ధృతం చేస్తాం
- సిపిఎం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

**కాటారం,అక్టోబర్ 4 నవభూమి ప్రతినిధి:** మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యకర్తల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ మాట్లాడుతూ కాటారం మండల కేంద్రంలో మంథని ప్రధాన రహదారిని ఆనుకొని పేద ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకొని ధనార్ధనే ధ్యేయంగా నిబంధనలు పాటించకుండా సిండికేట్ అయి మద్యం విక్రయం చేస్తున్న తెలంగాణ వైన్స్, శ్రీనివాస వైన్స్ లపై చర్యలు తీసుకోవాలని అవి ప్రధాన రహదారిని ఆనుకొని ఉండడం వలన పార్కింగ్ ప్లేస్ లేక రహదారిపైనే ఎన్నో వాహనాలను నిలుపుదల చేస్తున్నారని నిత్యం మంథని నుంచి భూపాలపల్లి వైపుగా వెళ్లే లారీలు, బస్సులు నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడం వలన యాక్సిడెంట్లు జరిగి కుటుంబాలు నష్టపోయే పరిస్థితి ఉందని గతంలో నాలుగైదు యాక్సిడెంట్లు అయిన సంబంధిత అధికారులు దానిని పట్టించుకోవడం లేదని ఇదే కొనసాగితే ఎక్కువ మొత్తంలో కూలి నాలి చేసుకునే అణగారిన వర్గాల ప్రజల మీద ఈ భారం పడుతుందని వారి కుటుంబం లో ఒకరిని నష్ట పోతే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆరోపించారు.దీనికి సిండికేట్ అయి నడిపిస్తున్న ఆ వైన్సులు, సంబంధిత అధికారులు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా గ్రామ స్థాయిలో బెల్ట్ షాపుల విక్రయానికి ఈ వైన్సులు కృషి చేస్తున్నాయని గ్రామీణ స్థాయిలో ఉండే యువత బెల్ట్ షాప్ ల ద్వారా మద్యానికి ప్రభావితులై అటు నుంచి గంజాయి,డ్రగ్స్ వైపు మరలుతున్నారని ఇది వారి భవిష్యత్తుకే చాలా ప్రమాదకరమని అన్నారు.దేశాన్ని మార్చగలిగే శక్తి సామర్థ్యాలు ఉన్న యువతరం నాశనం కావడానికి ప్రధాన కారణం ఈ వైన్సులు ప్రోత్సహించే బెల్టు షాపులేనని వీటి పైన అధికారులు ప్రజా ప్రతి నిధులు, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామీణ స్థాయిలో విపరీతంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై వాటిని నిలిపేసే విధంగా కఠిన చర్యలు తీసు కోవాలని అదే విధంగా ప్రధాన రహధారిని అనుకొని ఉన్న తెలంగాణ, శ్రీనివాస్ వైన్స్ లను కనీసం 200 మీటర్ల లోపల మద్యం విక్రయం జరిగే విధంగా అధికారుల చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకోలు ధర్నాలు పూర్తి స్థాయిలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బొడ్డు స్మరన్ ,మల్లేశ్వరి, తిరుపతి, గణేశ్వరి ,బొడ్డు కిషోర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# అప్పుల బాధతో వ్యక్తి మృతి






**కౌడిపల్లి (నవభూమి)** : మండల కేంద్రంలో అప్పుల బాధతో బర్ల కృష్ణ 44 చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన కౌడిపల్లి మండలంలోని బతుకమ్మ తండా సమీపంలో సేరిలా దుర్గయ్య పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకొని మరణించినట్టుగా తెలియడంతో స్థానిక పోలీసులు అక్కడికి చేరుకొని మృతి దేహాన్ని పంచనామా అనంతరం మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వాసుకి తరలించారు ఈ విషయంపై ఎలాంటి అనుమానాలు లేవని బర్ల శోభ వ్యక్తం చేశారు చాలా రోజుల నుండి అప్పులతో జీవిత పై విరక్తి చెంది తన భర్త ఉరివేసుకొని మరణించడం జరిగిందని భార్య ఫిర్యాదు మేరకు కౌడిపల్లి పోలీస్ పరిధిలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్-నవభూమి న్యూస్** :ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు, ఆసుపత్రి పరిసరాలు, భోజనశాల, వంటగది పరిశీలించి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వివిధ రకాల అనారోగ్యం సమస్యలతో వచ్చే ప్రజల పట్ల స్నేహపూర్వకంగా మెదులుతూ మెరుగైన వైద్య సేవలు అందించాలని, మెనూ ప్రకారం రోగులకు మధ్యాహ్నం భోజనం అందించాలని తెలిపారు. వైద్య చికిత్సలకు అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని తెలిపారు. రోగులకు అందించే మధ్యాహ్నం భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తాజా కూరగాయలు వినియోగించాలని తెలిపారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి క్యాంటీన్ సందర్శించారు. ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందింది మహిళా శక్తి పథకం ద్వారా వివిధ వ్యాపార అంశాలు నిర్వహించేందుకు రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





### మెర్క్యురీ ఈవి టెక్ లిమిటెడ్ బోర్డు హైటెక్ ఆటోమోటివ్‌లో

# 70% వాటా కొనుగోలు ఆమోదించింది

MERCURY EV

**హైదరాబాద్, 04 అక్టోబర్ (నవభూమి) :** విస్తృత శ్రేణి ఎలక్ట్రిక్ వాహనాల తయారీ వ్యాపారంలో నిమగ్నమై ఉన్న ఈవి పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న మెర్క్యురీ ఈవి టెక్ లిమిటెడ్, హైటెక్ ఆటోమోటివ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 70% వాటా కొనుగోలు/కొనుగోళ్లకు బోర్డు ఆమోదం తెలిపినట్లు ప్రకటించింది. మెర్క్యురీ ఈవి-టెక్ లిమిటెడ్ యొక్క అనుబంధ కంపెనీగా పరిగణించబడుతుంది. హైటెక్‌లో మెర్క్యురీ 70% వాటాను కొనుగోలు చేయడం పశ్చిమ బెంగాల్‌లోని 3 డబల్యూ (త్రీ-వీలర్) మార్కెట్‌లో దాని స్థానాన్ని బలోపేతం చేయడానికి ఒక వ్యూహాత్మక చర్య. ఈ ప్రాంతం పెరుగుతున్న డిమాండ్ మరియు స్కేల్‌కు సంభావ్యతకు ప్రసిద్ధి చెందింది, ఇది ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది మరియు ఖర్చులను తగ్గిస్తుంది. మెజారిటీ వాటాను కొనుగోలు చేయడం ద్వారా, మెర్క్యురీ హైటెక్ యొక్క ప్రస్తుత కార్యకలాపాలు, పంపిణీ నెట్‌వర్క్‌లు మరియు కస్టమర్ బేస్‌లను ప్రభావితం చేయగలదు. ఇది మార్కెట్ వాటాను పెంచడానికి మరియు మెరుగైన లాభదాయకతకు దారి తీస్తుంది. అదనంగా, ఈ సముపార్జన నుండి సినర్జీలు భాగస్వామ్య వనరులు, సాంకేతికత బదిలీ మరియు ఉత్పత్తి అభివృద్ధిలో ఆవిష్కరణలను అనుమతించవచ్చు. కంపెనీ ఎలక్ట్రిక్ 3 వాట్స తయారీలో ఉంది.ఇటీవల, కంపెనీ బిఎస్స్మాల్ఈ ల్క్యాప్ ఇండెక్స్‌లో చేర్చబడింది. ఈ మైలురాయి పరిశ్రమలో వృద్ధి మరియు ఆవిష్కరణలకు కంపెనీ యొక్క నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. బిఎస్ఈ స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లో భాగంగా, మెర్క్యురీ ఈవి టెక్ లిమిటెడ్ దాని వృద్ధి పథాన్ని మరింత మెరుగుపరుస్తుంది. ఈ గుర్తింపు ఎలక్ట్రిక్ వాహన సాంకేతికతను అభివృద్ధి చేయడానికి మరియు దాని వాటాదారులకు విలువను అందించడానికి కంపెనీ యొక్క అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. గతంలో కంపెనీ రూ. ఈక్విటీ షేర్ల ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా 118.06 కోట్లు మరియు గరిష్టంగా రూ. కన్వర్టిబుల్ వారెంట్ల ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా 362.25 కోట్లు. ప్రతిపాదిత కేటాయింపుల్లో ఎఫ్‌పిఐలు ఫోర్బ్స్ ఇఎమ్ఎఫ్, నెక్స్‌ప్యాక్ లిమిటెడ్, ఎమినెన్స్ గ్లోబల్ ఫండ్ పిసిసి, ఎజి డైనమిక్ ఫండ్స్ లిమిటెడ్. ఇతర హెచ్ఎన్1 కేటగిరీ ఇన్వెస్టర్లు ఉన్నాయి. మొత్తం నిధి రూ. సేకరించిన 480 కోట్లు వర్కింగ్ క్యాపిటల్, ఎలక్ట్రిక్ కార్ డెవలప్‌మెంట్, క్యాపిటల్ ఎక్స్‌పాన్షన్ మొదలైనవాటికి ఉపయోగించబడతాయి. ఈ నిధుల సేకరణ ఉత్పత్తి యొక్క ఉత్పత్తిని పెంచుతుంది అలాగే కంపెనీ యొక్క క్యూ3 నుండి వాహన విక్రయ సంఖ్యను చూడటం ఆసక్తికరంగా ఉంటుంది.

### ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు

# అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

■ **జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**





**ఆసిఫాబాద్ నవ భూమి న్యూస్ :** ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఎస్. పి. ప్రభాకర్ రావు లతో కలిసి ఖరీఫ్ వరి ధాన్యము కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, ఐ. కె. పి., కార్మిక, రవాణా, బ్యాంక్ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తూకం యంత్రాలు, టార్పాలిన్ కవర్లు, గన్ని సంచులు, హక్ రిమూవర్, డిజిటల్ మైక్రో మీటర్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో 34 కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అవసరం మేరకు అదనపు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం సన్నరకం వడ్ల కు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించినందున సన్న రకం వడ్లు, దొడ్డు రకం వడ్ల కొనుగోలు చేసేందుకు వేరువేరుగా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల నుండి సన్నరకం వడ్లు రాకుండా సరిహద్దు మండలాలలో తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసి తనిఖీ నిర్వహించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు అనంతరం వెంటనే జిల్లాలు ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు సామర్థ్యం మేరకు కేటాయించిన ప్రకారం ధాన్యం తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఐ. కె. పి., ఫ్యాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై పర్యవేక్షించాలని, జిల్లాలో సన్నరకం వడ్లు సాగు విస్తీర్ణం అధికంగా ఉందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధరలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను తప్పనిసరిగా రైతులకు చెల్లించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావలసిన ధాన్యం నాణ్యత పై పాటించవలసిన నిబంధనలను గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

